ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 21-3-2026 | పేజీలు: 16

# ఘనంగా ఆలయ వార్షికోత్సవం



**బోథ్, మార్చి 20 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని రఘునాథ్ పూర్ గ్రామ సమీపంలో గల కండి ప్రాంతం వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవం లింభాజీ మహారాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపు అందించే వైద్య సేవలను సద్వి నియోగం చేసుకోవాలి



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 20, (ప్రజా జ్యోతి):** స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపులో అందించే వైద్య సేవలను ప్రజ లు సద్వినియోగం చేసుకోవా లని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అ న్నారు. 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భా గంగా శుక్రవారం జిల్లా కేంద్రం లోని శాంతినగర్ ప్రాథమిక ఆ రోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసి న స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపు ను సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను ఆయన స్వయంగా పరిశీలిం చి, చికిత్స వివరాలపై ఆరా తీ సి వైద్యులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడు తూ జిల్లాలోని వివిధ ప్రాథమి క ఆరోగ్య కేంద్రాల్లో ఇటువంటి స్పెషలిస్ట్ క్యాంపులు నిర్వహి స్తున్నామని, దీని ద్వారా గ్రా మీణ, పట్టణ ప్రాంత ప్రజలకు నిపుణులైన వైద్యులతో సేవ లు అందుతున్నాయని ఆయ న తెలిపారు. ముఖ్యంగాక్యాం పులలో గుర్తించిన రిఫరల్ కే సులపై ప్రత్యేక దృష్టి సారించా లని వైద్యులకు సూచించారు. దంతన్‌పల్లి పిహెచ్ సిలో గు ర్తించిన 10 మంది కంటి వ్యా ధిగ్రస్తులలో 5 మందికి రిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా ఆపరేషన్లు చేయించినట్లు గు ర్తు చేశారు. నేటి క్యాంపులో కూడా పీడియాట్రిక్, కార్డియా లజీ సమస్యలతో బాధపడు తున్న వారిని గుర్తించి, మెరుగై న చికిత్స కోసం రిమ్స్‌కు రిఫ ర్ చేయాలని ఆదేశించారు. అ దే విధంగా పట్టణంలోని వివి ధ వార్డుల్లో పారిశుధ్య నిర్వా హణలో భాగంగా చెత్త సేకర ణ కోసం ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని, మరో 5-6 రోజుల్లో అదనపు కార్మికులు అందుబాటులోకి వస్తారని పేర్కొన్నారు. మున్సి పాలిటీ లో పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచడానికి సి ఎస్ ఆ ర్ నిధులతో మరిన్ని స్వచ్ఛ ఆటోలను సమకూర్చుతామ ని వెల్లడించారు. అలాగే, బ హిరంగ ప్రదేశాల్లో చెత్త వేయ కుండా నిరోధించేందుకు 'గార్బే జ్ వల్నరబుల్ పాయింట్ల' వద్ద సీసీటివి కెమెరాలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ముస్లిం సోద ర, సోదరీమణులకు, జిల్లా ప్ర జలకు రంజన్ పండుగ శుభా కాంక్షలు తెలిపారు.



# రంజాన్ పండుగకు పటిష్ట బందోబస్తు

భైంసా లోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును పరిశీలించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,

**ఖానాపూర్ మార్చి 20( ప్రజా జ్యోతి):** నెడు జరగబోయే రంజాన్ పండుగ సందర్భంగా,నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని గడ్డన్నవాగు వద్ద ఉన్న ఈద్గా దగ్గర ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. రంజాన్ పండగ సందర్భంగా పెద్ద ఎత్తున ముస్లిం సహోదరులు ప్రార్థనలు చేసుకోవడానికి ఈద్గాను సందర్శిస్తారు,కావున దీన్ని దృష్టిలో ఉంచుకొని, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, ప్రజల రాకపోకల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, తో పాటు, ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ లు,ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐ లు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాలకు గ్యాస్ సరఫరా పకడ్బందీగా సాగాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 20 ,( ప్రజాజ్యోతి ):** జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలకు గ్యాస్ సిలిండర్ల సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా పకడ్బందీగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శు క్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో అందుబాటులో ఉన్న గ్యాస్ సిలిండర్ల స్టాక్ వివరాలను కలెక్టర్ సమీక్షించారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి వసతి గృహంలో సరిపడ సిలిండర్ల నిల్వ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. గ్యాస్ ఏజెన్సీలు వసతి గృహాల అవసరాలకు అనుగుణంగా సమయానికి సరఫరా చేయాలని స్పష్టం చేశారు. వసతి గృహాల నిర్వాహకులు గ్యాస్ ఏజెన్సీలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సరఫరా లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా గ్యాస్ సరఫరాలో సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత తహసీల్దార్లకు సమాచారం అందించాలని ఆదేశించారు. తహసీల్దార్లు తరచూ వసతి గృహాలను తనిఖీ చేసి గ్యాస్ సిలిండర్ల నిల్వను పరిశీలించాల్సిందిగా పేర్కొన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్లు, వసతి గృహాల అధికారులు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ వసతి గృహాలకు గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, డీఈఓ భోజన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల అధికారులు దయానంద్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం డివిజన్ అభివృద్ధే లక్ష్యం

**50వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ పెట్టం స్వరూప లక్ష్మణ్**

**"ప్రజా జ్యోతి"తో మాటామంతి**

**మంచిర్యాల, 20, మార్చి (ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 50వ డివిజన్ నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున గెలుపొందిన మహిళా కార్పొరేటర్ పెట్టం స్వరూప లక్ష్మణ్ ప్రజల సమస్యల పరిష్కారం, డివిజన్ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. "ప్రజా జ్యోతి"తో జరిగిన మాటామంతి లో మహిళా కార్పొరేటర్ పలు అంశాలపై స్పందించారు.

ప్రజా జ్యోతి: ఒక మహిళగా నేటి పరిస్థితుల్లో రాజకీయాల్లోకి రావడానికి ఎందుకు అనిపించింది? స్ఫూర్తి ఎవరు?

కార్పొరేటర్: మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని, తాను కూడా సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. తనకు స్ఫూర్తి తన భర్త పెట్టం లక్ష్మణ్ అని పేర్కొన్నారు.

ప్రజా జ్యోతి: కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా మీ దృష్టికి వచ్చిన సమస్యలు, ఇచ్చిన హామీలు ఏమిటి?

కార్పొరేటర్: ఎన్నికల సమయంలో ప్రజలు ప్రధానంగా వీధిదీపాలు, మంచి రోడ్లు, పారిశుద్ధ్య సమస్యలను ప్రస్తావించారని చెప్పారు. గెలిస్తే ఈ సమస్యలను పరిష్కరించడంతో పాటు మంచినీటి సరఫరా, పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు, షాదీ ముబారక్ వంటి ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తానని హామీ ఇచ్చానన్నారు.

ప్రజా జ్యోతి: మీ డివిజన్‌లో రాళ్లవాగు సమస్య (వర్షాకాలంలో వరదలు) ఎలా పరిష్కరిస్తారు?

కార్పొరేటర్: రాళ్లవాగు సమస్య పరిష్కారం కోసం కరకట్ట నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సమీప డివిజన్‌లో ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని, కార్మెల్ హైస్కూల్ నుంచి శివాలయం వరకు బ్రిడ్జి నిర్మాణంతో పాటు పనులు కొనసాగుతున్నాయని



వివరించారు.

ప్రజా జ్యోతి: ఒక మహిళ కార్పొరేటర్‌గా మహిళల కోసం ప్రత్యేకంగా ఏమి చేస్తారు?

కార్పొరేటర్: మహిళా గ్రూపులను ఏర్పాటు చేసి వారికి ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని రకాల పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానన్నారు.

ప్రజా జ్యోతి: మీ డివిజన్‌లో కార్పొరేషన్ నుంచి ఏ అభివృద్ధి పనులు కావాలని కోరుకుంటున్నారు?

కార్పొరేటర్: మహిళా సంఘానికి భవనం, ఓపెన్ జిమ్, చిన్నారుల పార్క్, డివిజన్ కార్యాలయం, అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు అవసరమని చెప్పారు. డ్వాక్రా మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. డివిజన్ కార్యాలయం కోసం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సహకారం అందించినట్లు పేర్కొన్నారు.

ప్రజా జ్యోతి: మీరు బీఆర్ఎస్ పార్టీ నుంచి కార్పొరేటర్‌గా గెలిచారు. భవిష్యత్తు రాజకీయాలు ఎలా ఉంటాయి?

కార్పొరేటర్: తాను బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధినని, అదే పార్టీలో కొనసాగుతానని స్పష్టం చేశారు. ప్రతిపక్ష కార్పొరేటర్‌గా కార్పొరేషన్ సమావేశాల్లో ప్రజా సమస్యలపై గళం వినిపిస్తానని, పార్టీ మారే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# ఫూలే సంస్కృతిని అందరూ ఆచరించాలి

**మంచిర్యాల, 20, మార్చి (ప్రజా జ్యోతి):** మహాత్మా జ్యోతిరావు ఫూలే అందించిన బహుజన సంస్కృతిని బీసీ, ఎస్సీ, ఎస్టీ, బహుజన వర్గాల ప్రజలందరూ ఆచరించాలని వక్తలు పిలుపునిచ్చారు. మంచిర్యాల పట్టణంలోని ఫూలే భవన్‌లో నిర్వహించిన "ఫూలే ఉగాది సంబరాలు" కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా




నివాళులు అర్పించారు. బహుజన వర్గాల శ్రమతోనే ప్రపంచం నడుస్తుందని, మనువాదులు ప్రవచించే మంత్రాలు, పంచాంగాల వల్ల కాదన్న సత్యాన్ని ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ప్రకృతిలో జరిగే మార్పులకు సూచికగా ఉగాది పండుగను స్వీకరించి, బహుజన సంస్కృతి ప్రకారం పండుగలను జరుపుకోవాలని కోరారు. ఆధిపత్య వర్గాల సంస్కృతిని త్రోసిపుచ్చి, బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో శ్రామిక వర్గ సంస్కృతిని బలపరచాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తును పంచాంగాల ఆధారంగా చెప్పలేమని, మూఢనమ్మకాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని హెచ్చరించారు. గ్రహాలు, నక్షత్ర ఫలితాలపై ఆధారపడకుండా కష్టపడి పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని అ న్నారు. బహుజన వర్గాలే సమస్త సంపద సృష్టికర్తలని, వారు ఆత్మాభిమానంతో జీవిస్తూ మనువాదుల ముందు తలవంచే పరిస్థితిని ముగించుకోవాలని సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెరలో జరిగిన దాడిలో ప్రాణం కోల్పోయిన బహుజన కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు దేవి పోచయ్య, జన విజ్ఞాన వేదిక నాయకులు ఎర్ర కిష్టయ్య, మానవ వికాస వేదిక నాయకులు పత్తి సత్తయ్య, దళిత ఫోరమ్ నాయకులు యుగంధర్ సాయి, సామాజిక ఉద్యమకారులు వేముల అశోక్, అన్నం రమేష్, వేముల కిరణ్, షబ్బీర్ పాషా, తాదూరి పోచన్న, బుస్సా యాదగిరి, గౌరయ్య, చలమల్ల అంజయ్య, పాదం సుధాకర్, శ్రీరాముల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది రోజున పనులు నిర్వహించడం సరికాదు

**డీఐ ఈఓ కు వినతి పత్రం**

**మంచిర్యాల, 20, మార్చి (ప్రజా జ్యోతి ):**

మంచిర్యాల జిల్లా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి అంజయ్య కు అడ్వకేట్ కొట్టే నటేశ్వర్ (రాష్ట్రీయ హిందూ పరిషత్ లీగల్ సెల్, తెలంగాణ రాష్ట్రం), కర్ణ కంటి రవీందర్ (హిందూ ఉత్సవ సమితి, మంచిర్యాల) కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందువుల నూతన సంవత్సరమైన పరాభవ నామ సంవత్సరం ఉగాది పర్వదినం రోజున అధికారికంగా సెలవు ఉన్నప్పటికీ, ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో ఇంటర్మీడియట్ పేపర్ వాల్యుయేషన్ నిర్వహించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర మతాల పండుగలకు ప్రభుత్వాలు గౌరవంగా సెలవులు ప్రకటిస్తున్నప్పటికీ, హిందువుల పండుగల విషయంలో అలాంటి ప్రాధాన్యత ఇవ్వకపోవడం వివక్షకు ఉదాహరణగా నిలుస్తోందని విమర్శించారు. గతంలో సమ్మక్క–సారక్క జాతర సమయంలో కూడా ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నిర్వహించడం ద్వారా హిందువుల భావాలను దెబ్బతీశారని అన్నారు. హిందువుల మెజారిటీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మైనారిటీ వర్గాల ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని వారు ఆరోపించారు. ఈ విధానాన్ని తక్షణమే మార్చాలని, లేకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన విధంగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉగాది పచ్చడి పంపిణీ చేసిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం

**మంచిర్యాల, 20,మార్చి (ప్రజా జ్యోతి):** సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉగాది పండుగ సందర్భంగా పచ్చడి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మార్కెట్ ఏరియాలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జీవితం అనేది కష్టసుఖాల సమ్మేళనమని, ఉగాది పచ్చడిలో ఉన్న ఆరు రుచుల్లాగానే మన జీవితంలో కూడా వివిధ అనుభవాలు ఉంటాయని పేర్కొన్నారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలను తొలగించి, సుఖశాంతులను తీసుకురావాలని భగవంతుని ప్రార్థించారు. అందరికీ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్యతో పాటు నాయకులు రాంరెడ్డి, పర్వతాల యాదవ్ పాల్గొన్నారు.



# విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి

**‹ సింగరేణి భవన్‌లో ఉగాది వేడుకలు**

**మంచిర్యాల, 20, మార్చి (ప్రజా జ్యోతి):** తెలుగు ప్రజల ప్రముఖ పండుగ అయిన ఉగాది సందర్భంగా సింగరేణి భవన్‌లో ప్రత్యేక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధికారులు, కార్మికులు, వివిధ విభాగాల సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పండుగ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేసి, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తూ, సింగరేణి మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను అధిగమించి మరింత ముందుకు సాగాలని, బొగ్గు రంగానికే పరిమితం కాకుండా ఇతర రంగాల్లోకి విస్తరించి, తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా అభివృద్ధి చెందాలని అభిప్రాయపడ్డారు.

**కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి పండుగ సందడిని పంచుకున్నారు.**



ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) తిరుమలరావు, డైరెక్టర్ (కోల్ మూమెంట్స్) వెంకన్న జాదవ్, కోఆర్డినేషన్ డివిజన్ ఎడిఎం భాస్కర్, డివై సివిల్ బాలకృష్ణయ్య, డీఎం పర్సనల్ వెల్ఫేర్ కిరణ్‌తో పాటు అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సేవ్ సింగరేణి జాత 2వ రోజుకు

**మంచిర్యాల, 20, మార్చి (ప్రజా జ్యోతి):** సింగరేణి కార్మికుల హక్కుల సాధన, సంస్థ పరిరక్షణ లక్ష్యంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సేవ్ సింగరేణి' జాత రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలోని పలు గనుల వద్ద గేట్ మీటింగ్‌లు నిర్వహించి కార్మికులను చైతన్యపరిచారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా హాజరైన యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో అధిక రాజకీయ జోక్యం పెరిగి సంస్థ ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన రూ.51 వేల కోట్ల బకాయిలను ఇప్పటికీ చెల్లించకపోవడం వల్ల సంస్థ భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. ఈ బకాయిల కారణంగా కొత్త గనుల ప్రారంభం, యంత్రాల కొనుగోలు వంటి అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, తద్వారా సంస్థ అభివృద్ధి మందగించిందని అన్నారు. సింగరేణి సంస్థ మనుగడ కొనసాగాలంటే ప్రభుత్వం వెంటనే బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికుల పెండింగ్ సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. కారుణ్య నియామకాలలో అవినీతి ఆరోపణల నేపథ్యంలో మెడికల్ బోర్డును నిలిపివేయడం వల్ల అనారోగ్యంతో ఉన్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అవినీతి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, కానీ మెడికల్ బోర్డును కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా పెర్క్స్‌పై ఇన్కమ్ ట్యాక్స్‌ను యాజమాన్యమే భరించాలని, సొంత ఇల్లు పథకాన్ని అమలు చేయాలని, కొత్త బొగ్గు గనులు ప్రారంభించాలని, ఖాళీగా ఉన్న క్లారికల్ పోస్టులను భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, డిస్మిస్ అయిన కార్మికులకు మరో అవకాశం ఇవ్వాలని, పెండింగ్ విజిలెన్స్ కేసులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఏప్రిల్ నెలలో సమ్మెకు పిలుపు నిస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, వై.వి.రావు, ముస్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కే. బాజీ సైదా, ఉపాధ్యక్షుడు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, నాయకులు బద్రి బుచ్చయ్య, నాగభూషణం, మూడ సుధాకర్, అఫ్రోజ్ ఖాన్, ఫిట్ కార్యదర్శులు దాడి రాజయ్య, గునిగంటి నరసింగరావు, లచ్చన్న నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి ఆదర్శనీయం

**కొమురం భీం జిల్లా ప్రతినిధి మార్చ్ 20 ప్రజా జ్యోతి:** కొమురం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండల సామేల గ్రామపంచాయతీలో రాత్రి వేళలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉగాది పండగ సందర్భంగా ప్రతి ఇంటికి వెలుతురు ఉండేలా గ్రామపంచాయతీ సర్పంచ్ వడ్గురే సంతోష్ ఆధ్వర్యంలో వీధి దీపాలు అమర్చడంతో సంతోషం వ్యక్తపరుస్తూ గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధికి ఆదర్శనీయమన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగభూషణ్ గ్రామ పటేల్ వడ్గురే నాందేవ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా సింగరేణి అభివృద్ధి చెందాలి




**మంచిర్యాల, 20, మార్చి (ప్రజా జ్యోతి):** తెలుగు ప్రజల ప్రముఖ పండుగ అయిన ఉగాది సందర్భంగా సింగరేణి భవన్‌లో ప్రత్యేక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధికారులు, కార్మికులు, వివిధ విభాగాల సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పండుగ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేసి, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి పండుగ సందడిని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) తిరుమలరావు, డైరెక్టర్ (కోల్ మూమెంట్స్) వెంకన్న జాదవ్, కోఆర్డినేషన్ డివిజన్ ఎడిఎం భాస్కర్, డివై సివిల్ బాలకృష్ణయ్య, డీఎం పర్సనల్ వెల్ఫేర్ కిరణ్‌తో పాటు అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జన్నారం,మార్చ్20(ప్రజాజ్యోతి)

# ప్రజలకు అందుబాటులో ఉంటూ,సమయపాలన పాటించాలి. డిప్యూటీ డీఎంహెచ్వో సుధాకర్ నాయక్

**జన్నారం,మార్చ్20(ప్రజాజ్యోతి):** వైద్యులు, వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించాలని మంచిర్యాల జిల్లా డిప్యూటీ డిఎంహెచ్వో సుధాకర్ నాయక్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా టిబి, ఎన్సిడి, లెప్రసీ, మలేరియా లాంటి వ్యాధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ సరఫరా చేయాలని సూచించారు.రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు



# ప్రకృతి మిత్ర ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పిచ్చుకల దినోత్సవం



**మంచిర్యాల, 20, మార్చి ( ప్రజా జ్యోతి ):** ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాలలోని కలెక్టరేట్ రోడ్డులో "ప్రకృతి మిత్ర" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిచ్చుకల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. వెదురు, కర్ర, గడ్డి, మట్టి వంటి సహజ పదార్థాలతో తయారు చేసిన పిచ్చుకల గూళ్లు, మట్టి పాత్రలు, వాటి ఆహారం అయిన జొన్న గొలుసులు, ధాన్యాలతో రూపొందించిన ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది. పిచ్చుకల సంరక్షణపై ప్లకార్డులు ప్రదర్శించి, నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి మిత్ర సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ, 2024లో ప్రారంభమైన ఈ సంస్థ లక్ష్యాలను వివరించారు. భూమిపై ప్రతి పౌరుడు పర్యావరణానికి హాని కలిగించని జీవన విధానాన్ని అలవరుచుకుని ప్రకృతి మిత్రులుగా మారాలని పిలుపునిచ్చారు. ఎండాకాలంలో పిచ్చుకల కోసం ఇంటి పరిసరాల్లో మట్టి పాత్రల్లో నీరు, ధాన్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పక్షులను కాపాడటం అంటే ప్రకృతిని కాపాడినట్టేనని, ఒక చెట్టు నాటడం అనేది అనేక పక్షులకు నివాసం కల్పించినట్టేనని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన మంచిర్యాల నగర పాలక సంస్థ 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ మాట్లాడుతూ, పిచ్చుకలు ఉన్న ప్రదేశాల్లో పరిసరాలు శుభ్రంగా ఉంటాయని తెలిపారు. అవి హానికర క్రిమి కీటకాలను తింటూ పర్యావరణ సమతుల్యతను కాపాడుతున్నాయని అన్నారు. తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ మాట్లాడుతూ, పిచ్చుకలు ప్రకృతి పరిరక్షణలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని, వేసవిలో వాటి కోసం నీరు, ఆహారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అ న్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఎన్నికైన కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణను శాలువాతో సన్మానించి, పచ్చని మొక్కను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ జిల్లా కార్యాలయం ఏఓ పొన్న మల్లయ్య, ప్రముఖ న్యాయవాదులు అలేఖ్యనటేశ్వర్, పశువైద్యాధికారి డా. గుల్లపల్లి శంకర్ లింగం, మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కిష్టయ్య, సినీ గేయ రచయిత అక్కల చంద్రమౌళి, ప్రకృతి మిత్ర సభ్యులు మహేందర్, వంశీ, పి. స్వర్ణ, కె. శోభ, సునీత, రాధ, శరత్ చంద్ర, రాజశేఖర్ తదితరులు, పిచ్చుకల ప్రేమికులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ హామీలు వెంటనే అమలు చేయాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్**

**మంచిర్యాల, 20, మార్చి ( ప్రజా జ్యోతి ):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు మేరకు ఆయన ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించి, కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నగునూరి వెంకటేశ్వర గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. ముఖ్యంగా రైతు భరోసా నిధులు విడుదల చేయడంలో ఆలస్యం జరుగుతోందని, వెంటనే పెండింగ్ బిల్లులను రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. రైతులు ఆరుగాలం కష్టపడి పంటలు పండించినా, అతివృష్టి, అనావృష్టి, అకాల వర్షాల కారణంగా భారీ నష్టాలు చవిచూస్తున్నారని తెలిపారు. సరైన దిగుబడులు రాకపోవడం, గిట్టుబాటు ధరలు లేకపోవడం వల్ల రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమా పథకం అమలు చేస్తామని, రైతుల ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే ఇప్పటికీ ఆ పథకం అమలు కాలేదని విమర్శించారు. గత వానాకాలంలో అధిక వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్నప్పటికీ రైతులకు సరైన పరిహారం అందలేదని తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తే ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు భరోసా కలుగుతుందని, నష్టపరిహారం సకాలంలో అందుతుందని అన్నారు. దీంతో రైతుల ఆత్మవిశ్వాసం పెరిగి వ్యవసాయ రంగం స్థిరపడుతుందని పేర్కొన్నారు. రాబోయే వానాకాలం సీజన్ నుంచైనా రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదనంగా, రైతు భరోసా కింద ఎకరానికి సంవత్సరానికి 15 వేల చొప్పున పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని, రైతు రుణమాఫీ కింద 2 లక్షల వరకు బకాయిలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఆమరాజుల శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోయల ఎమాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ తదితరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్లో భాగంగా మేయర్ పర్యటన



**మంచిర్యాల, 20, మార్చి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలు ప్రజలలో విశేష స్పందనను రేకెత్తిస్తున్నాయి.ప్రజల సంక్షేమం,పట్టణాల అభివృద్ధి, పరిశుభ్రతతో పాటుగా ఆరోగ్య భద్రత లక్ష్యంగా ఈకార్యక్రమం కొనసాగుతోంది.ఈనేపథ్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది."మంచిర్యాల శుభ్రత – ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత"అనే నినాదంతో చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో స్థానిక ప్రజలు,ప్రజాప్రతినిధులు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 19వ డివిజన్ కార్పొరేటర్ కాకుల వరలక్ష్మి యువరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంచిర్యాల కార్పొరేషన్ మేయర్ ధర్నీ మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య పాల్గొన్నారు. మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి తదితర నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా రోడ్ల శుభ్రత,చెత్త తొలగింపు,కాలువల శుద్ధి, ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టారు.ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత ఎంత ముఖ్యమో నాయకులు వివరించారు.ఈసందర్భంగా మేయర్ ధర్నీ మధుకర్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు.డిప్యూటీ మేయర్ సల్ల రమ్య కూడా ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెరిగి,ఆరోగ్య భద్రతకు బలమైన పునాది పడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు తెలిపారు.

## రంజాన్ పండుగ నిర్వహణకు ఈద్గాలో ఏర్పాట్లు

**మంచిర్యాల, 20, మార్చి ( ప్రజా జ్యోతి ):** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మంచిర్యాల పట్టణంలో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది.19వ డివిజన్ ఆండాలమ్మ కాలనీలోని ఈద్గా వద్ద కార్పొరేటర్ కాకుల వరలక్ష్మి యువరాజ్ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మున్సిపల్ సిబ్బందితో ఈద్గా ప్రాంగణాన్ని పూర్తిగా శుభ్రం చేయించి,చెత్తా చెదారాన్ని తొలగించారు.నమాజ్‌కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ముస్లింలు ఇక్కడికి వచ్చి నమాజ్ నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేస్తున్నామని కార్పొరేటర్ తెలిపారు.ఈ చర్యలు భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా చేపట్టినవని ఆమె పేర్కొన్నారు.

# విద్యుత్ బస్సులను ఆర్టీసీకే అప్పగించాలి సీఐటీయు

**ఈ మార్చి 24న డిపోల ముందు ధర్నాలకు పిలుపు**




**మంచిర్యాల, 20,మార్చి (ప్రజా జ్యోతి):** విద్యుత్ బస్సులను ఆర్టీసీకే కేటాయించి సంస్థను బలోపేతం చేయాలని సీఐటీయు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంచిర్యాల జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించే సర్వే క్యాంపెయిన్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని సీఐటీయు కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు సంకె రవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలోని పారిశ్రామిక మరియు నివాస ప్రాంతాల్లో కార్మికులు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించేందుకు విస్తృత స్థాయిలో సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళా కార్మికులు పని చేసే ప్రదేశాల్లో "రైట్ టు సిట్" అమలుపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. ఆర్టీసీ పరిరక్షణతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 24న జిల్లాలోని ఆర్టీసీ డిపోల ఎదుట ధర్నాలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. దేవిధంగా కార్మికోద్యమ నేత బీటీఆర్ వర్ధంతి మరియు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 6 నుంచి 14 వరకు సామాజిక సమస్యలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సీఐటీయు ఆధ్వర్యంలో నిర్వహించే సర్వే క్యాంపెయిన్‌లో కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# తెలంగాణ బడ్జెట్ ప్రజా సంక్షేమానికి దిశానిర్దేశం

**డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**



**ఆసిఫాబాద్, టౌన్ మార్చి 20 ప్రజా జ్యోతి** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అద్దం పట్టేలా ఉందని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తెలిపారు. రూ. 3,24,234 కోట్ల భారీ బడ్జెట్ ద్వారా అభివృద్ధి మరియు సంక్షేమానికి సమతౌల్యం సాధించిందని ఆమె అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం లక్ష్యంగా ప్రతి వర్గాన్ని ఆదుకునే విధంగా ఈ బడ్జెట్ రూపొందించబడిందని పేర్కొన్నారు. ముఖ్యంగా పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ బడ్జెట్ స్పష్టం చేస్తోందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సంక్షేమానికి పెద్దపీట వేయడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని మరింత వేగవంతం చేసే దిశగా ఈ బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కలకు ఆత్రం సుగుణక్క కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ పెంపుదల కేసు వాయిదా



**మంచిర్యాల, 20, మార్చి (ప్రజా జ్యోతి):** సింగరేణి విశ్రాంత ఉద్యోగుల కోల్ మైన్స్ పెన్షన్ పెంపుదల కోసం ఢిల్లీ హైకోర్టులో కొనసాగుతున్న కేసు మరోసారి వాయిదా పడింది. డివిజన్ బెంచ్ న్యాయమూర్తులు ఈ కేసును అదే కోర్టులోని సింగిల్ జడ్జికి బదిలీ చేస్తూ, తదుపరి విచారణను ఏప్రిల్ 6, 2026కు నిర్ణయించినట్లు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2015 నుంచి న్యూ ఢిల్లీ హైకోర్టులో కొనసాగుతున్న ఈ కేసు గత 11 సంవత్సరాలుగా నిరంతరం వాయిదాలు పడుతూ వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థ కూడా సాధారణ ప్రజలకు కాకుండా కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందనే భావన కలుగుతోందని వ్యాఖ్యానించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒకవైపు న్యాయస్థానాల్లో పోరాటం కొనసాగించడంతో పాటు, మరోవైపు కరువు భత్యంతో కూడిన 50 శాతం కోల్ మైన్స్ పెన్షన్ పెంపుదల కోసం దేశవ్యాప్తంగా కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు సమిష్టిగా చట్టబద్ధ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో మార్చి 30, 2026 న న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే కోల్ ఇండియా విశ్రాంత ఉద్యోగుల ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని తమ ఐక్యతను కేంద్ర ప్రభుత్వం, కోల్ ఇండియా యాజమాన్యానికి తెలియజేయాలని కోరారు. ఈ ఉద్యమం ద్వారా ప్రభుత్వానికి స్పష్టమైన సందేశం ఇవ్వాలని ఆయన అన్నారు. చివరగా, సింగరేణి విశ్రాంత ఉద్యోగులంతా రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా నిలబడి తమ హక్కుల సాధన కోసం ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# సమాచారహక్కు రక్షణ చట్టం -2005, రాష్ట్ర మహాసభల పోస్టర్లు విడుదల

**ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండల కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఐదవ రాష్ట్ర మహాసభ కరపత్రాలను జిల్లా అధ్యక్షులు వంగరి ప్రవీణ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మార్చి 24, 2026 వ తేదీన సూర్యాపేట జిల్లా లో నిర్వహించే సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ ఐదవ రాష్ట్ర మహాసభకు ఆర్టిఐ కార్యకర్తలు, సొసైటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులు, ఆర్టిఐ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి విస్తృతంగా చర్చించి, అట్టి సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం మరియు అధికారుల వద్దకు తీసుకువెళ్ళి, రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం మరింత బలోపేతం గా అమలు కావడానికి నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి కృషి చేయడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిప్పిరి.చరణ్ దాస్, భీమేష్, సమీర్, హరీష్, ప్రశాంత్, జిల్లా గంగన్న పాల్గొన్నారు.

# గణితం,విజ్ఞాన ఒలింపియాడ్ లో స్లేట్ విద్యార్థుల ప్రతిభ

**జన్నారం,మార్చ్20(ప్రజాజ్యోతి)** శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణితము మరియు విజ్ఞాన శాస్త్రం ఒలంపియాడ్ 2025 26లో జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.గణిత ఒలింపియాడ్ లో స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాలకు చెందిన ఐదవ తరగతి విద్యార్థిని లావుద్య సహస్ర రాష్ట్ర స్థాయి 4 వ ర్యాంక్,2వ తరగతి విద్యార్థి ఇషాన్ రాష్ట్ర స్థాయి 2వ ర్యాంక్, సైన్స్ ఒలంపియాడ్ లో 8వ తరగతి చెందిన ఆదిత్య రాష్ట్ర స్థాయి 1 వ ర్యాంక్ ,అలాగే గణిత ఒలంపియాడ్ లో స్లేట్ హైస్కూల్ కు చెందిన ఆరవ తరగతి విద్యార్థి శ్రీలొకిక్ రాష్ట్రస్థాయి 4వ ర్యాంక్,3వ తరగతి విద్యార్థి దీక్షశ్రీ రాష్ట్రస్థాయి 5వ ర్యాంకు, విజ్ఞాన శాస్త్ర ఒలంపియాడ్ లో హర్షిత్ మరియు షణ్ముఖ ప్రియా రాష్ట్ర స్థాయిలో నాలుగవ ర్యాంకులు అంతేకాకుండా జిల్లా స్థాయిలో ఫస్ట్, సెకండ్, థర్డ్ ర్యాంకులు మరియు కన్సోలేషన్ (గ్రేడ్స్ సాధించినట్లు స్లేట్ (గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి మరియు జిల్లాస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ.

**జన్నారం,మార్చ్20(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన సీదార్ల రామ్మోహన్ తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సీదార్ల ఉదయ్ కుమార్ లు శుక్రవారం రోజున మండలంలోని కిష్టాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ చేశారు. విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే డిక్షనరీలను పంపిణీ చేసిన వారిద్దరిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ నాయక్,శెట్టి రాజశేఖర్, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, నాగలక్ష్మి, గీత, స్వరూప, వెన్నెల, అంగన్వాడి టీచర్లు స్వరూప ,వనిత తదితరులు పాల్గొన్నారు

## ఆర్కే6 ఇంక్లైన్ మైన్ క్లోజర్ పనులపై జీఎం శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ

**మంచిర్యాల, 20, మార్చి (ప్రజా జ్యోతి):** బొగ్గు నిల్వలు పూర్తవడంతో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే6 ఇంక్లైన్ గనిలో కొద్ది నెలల క్రితం బొగ్గు ఉత్పత్తి నిలిపివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గని పూర్తిస్థాయి మూసివేత (మైన్ క్లోజర్) పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఈ పనులు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయా లేదా అన్నది తెలుసు కునేందుకు శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఫైనల్ మైన్ క్లోజర్ ప్రక్రియలో భాగంగా, గనిలో మైనింగ్ ప్రారంభానికి ముందు ఉన్న సహజ పరిస్థితులను మూసివేత అనంతరం తిరిగి పునరు ద్ధరించడం అవసరమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గని ప్రాంగణంలో జరుగుతున్న పర్యావరణ పరిరక్షణ చర్యలను జీఎం పరిశీలించారు. ముఖ్యంగా మొక్కల నాటకం ద్వారా గని పరిసరాలను మునుపటి సహజ స్థితికి తీసుకువచ్చే ప్రయత్నాలు ఎలా జరుగు తున్నాయో అని సమీక్షించారు. ఇప్పటికే చేపట్టిన పనులను పరిశీలించిన ఆయన, ఇంకా పూర్తి చేయాల్సిన పనులపై



గ్రూప్ ఏజెంట్‌తో పాటు సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. సంద్ర బృందం తనిఖీకి ముందు ఫైనల్ మైన్ క్లోజర్‌కు సంబంధించిన అన్ని పనులు నిబంధనలకు అనుగుణంగా పూర్తిచేయాలని ఆదేశించారు. అనంతరం కేంద్ర బొగ్గు గనుల శాఖ వద్ద డిపాజిట్‌గా ఉన్న నిధులు సంస్థకు తిరిగి వచ్చేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే5,6 గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయాల్లో ఉద్యోగులు జవాబుదారీతనంతో పనిచేయాలి

**మంచిర్యాల, 20,మార్చి (ప్రజా జ్యోతి):** కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు జవాబుదారీతనంతో పనిచేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం ఉదయం జీఎం కార్యాలయంలోని వివిధ విభాగాల్లో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జీఎం కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఇంజనీరింగ్, ఐఈడీ, క్వాలిటీ, ఐటీ, ఫారెస్ట్, ఫైనాన్స్, ఎస్టేట్స్, సర్వే విభాగాలతో



పాటు ఫస్ట్ ఫ్లోర్‌లోని పర్సనల్, సివిల్, పర్చేస్ విభాగాలను పరిశీలించారు. అన్ని సెక్షన్లలో తిరుగుతూ ఉద్యోగుల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ప్రతి విభాగాధిపతులతో సమావేశమై, ఆయా విభాగాల కార్యకలాపాలపై సమగ్రంగా ఆరా తీశారు. తమ పరిధిలో కొనసాగుతున్న పనులు, బాధ్యతలు ఎవరి వద్ద ఉన్నాయో తెలుసుకుని, కార్యాలయాల్లో పని చేసే ప్రతి ఉద్యోగి జవాబుదారీతనంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో పర్సనల్ విభాగం మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. రిటైర్డ్ ఉద్యోగుల టెర్మినల్ బెనిఫిట్స్ విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.సివిల్, ఎస్టేట్స్, ఫైనాన్స్ తదితర విభాగాలు తమ విధులను నిబద్ధతతో, సకాలంలో పూర్తి చేసి 'జీరో పెండెన్సీ' లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ దిశగా జీఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా సమయపాలనకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి ఉద్యోగి సమయా నికి విధులకు హాజరు కావాలని ఆదేశించారు. పనితీరు, క్రమశిక్షణలో శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం సింగరేణి వ్యాప్తంగా ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ తనిఖీల్లో జీఎంతో పాటు ఎస్ఓ టు జీఎం ఎన్. సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ రమణారావు, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, లా ఆఫీసర్ మల్లేష్, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గాహ్‌ల సందర్శన బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష

**మంచిర్యాల, 20, మార్చి (ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రంజాన్ పర్వదినం సందర్భంగా నేడు ( శనివారం) జరగనున్న ప్రార్థనలను దృష్టిలో ఉంచుకుని ఈద్గాహ్ ప్రాంగణాలను ఏసీపీ, సీఐ, ఎస్ఐ పోలీస్ అధికారులు సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సంబంధిత విభాగాల సిబ్బందితో కలిసి



ప్రాంగణాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రార్థనలకు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, మహిళలు మరియు వృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి పర్వదినాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## జిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గంలో మండల వాసులకు చోటు.







**జన్నారం,మార్చ్20(ప్రజాజ్యోతి):** జిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గంలో జన్నారం మండలానికి చెందిన ముగ్గురు సీనియర్ కాంగ్రెస్ నాయకులకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చోటు కల్పించారు. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా జన్నారం మండల కేంద్రానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సయ్యద్ ఇసాక్, జిల్లా ఉపాధ్యక్షులుగా మండల కేంద్రాన్ని చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుర్రం మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్ లను నియమించారు.తమపై నమ్మకంతో జిల్లా కార్యవర్గంలో స్థానం కల్పించిన ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కి ఋణపడి ఉంటామని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామని అన్నారు. జిల్లా కార్యవర్గంలో చోటు దక్కిన ఆ ముగ్గురిని పలువురు అభినందించారు.

## డీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పదవికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్నులే నారాయణ రాజీనామా



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 20 ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ డీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పదవికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో పనిచేస్తూ, యూత్ మండల అధ్యక్షుడు, మండల అధ్యక్షుడిగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానని తెలిపారు. పార్టీ ప్రతికూల పరిస్థితుల్లో కూడా సేవలు అందిస్తూ, అనేక కేసులు ఎదుర్కొన్నానని ఆయన పేర్కొన్నారు. ఇటీవల పీసీసీ ప్రకటించిన కుమ్రం భీమ్ జిల్లా కమిటీలో తనను కేవలం డీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించడం తనకు అవమానంగా అనిపించిందని నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి అనుభవం లేని వారికి, ఇటీవల చేరిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం బాధ కలిగించిందన్నారు. పార్టీ కష్టకాలంలో జెండా మోసిన కార్యకర్తగా ఈ నిర్ణయం తనను తీవ్రంగా నిరాశకు గురి చేసిందని పేర్కొంటూ, డీసీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పదవిలో కొనసాగలేనని స్పష్టం చేశారు. తన రాజీనామాను ఆమోదించాలని కోరుతూ, ఇకపై సాధారణ కార్యకర్తగా పార్టీ సేవలు కొనసాగిస్తానని తెలిపారు. ఇటీవల నియమించిన జిల్లా కమిటీ వల్ల పార్టీకి ఉపయోగం కంటే నష్టం ఎక్కువగా జరుగుతుందని తన అభిప్రాయాన్ని కూడా వెల్లడించారు.

# కనర్‌గాం పంచాయతీలో వీధి దీపాల ఏర్పాటు



**ఆసిఫాబాద్ టౌన్ , మార్చి 20 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని కనర్ గాం పంచాయతీ పరిధిలో గ్రామాభివృద్ధికి మరో అడుగు ముందుకేసింది. గ్రామంలో సర్పంచ్ కొట్నాక్ భీం రావు ఆధ్వర్యంలో పలు వీధుల్లో కొత్తగా వీధి దీపాలను ఏర్పాటు చేశారు. గ్రామంలోని చీకటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. వీధి దీపాల ఏర్పాటు వల్ల రాత్రి వేళల్లో ప్రజలకు సౌకర్యం కలగడంతో పాటు భద్రత కూడా మెరుగుపడుతుందని ఆయన అన్నారు.గ్రామస్తులు ఈ చర్యపై హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఖుషీ మిల్లెట్ & సీసీ కెమెరాల దుకాణం ప్రారంభం



**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 20 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన,మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస్ పంతులు ఖుషీ మిల్లెట్ & సీసీ కెమెరాల దుకాణాన్ని శుక్రవారం ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కలిసి ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అనంతరం వారు దుకాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చిరుధాన్యాలు (మిల్లెట్స్) ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో మిల్లెట్స్‌ను భాగం చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రస్తుత కాలంలో భద్రత పరంగా సీసీ కెమెరాల ప్రాధాన్యత పెరిగిందని, వీటి ద్వారా నేరాలను నియంత్రించవచ్చని చెప్పారు. ఒకే చోట ఆరోగ్యం మరియు భద్రతకు సంబంధించిన సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన శ్రీనివాస్ పంతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, వైస్ చైర్మన్ గాజుల రవీందర్, డైరెక్టర్ మారుతి పటేల్, మాజీ జెడ్పీటీసీలు పల్లె ప్రకాష్ రావు, దుర్గం సోమయ్య, సీనియర్ నాయకులు మోడెం సుదర్శన్ గౌడ్, చిరంజీవి గౌడ్, ఎండీ నిజాం, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు సురేష్ జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని కాంగ్రెస్ మోసం

**మంచిర్యాల, 20, మార్చి (ప్రజా జ్యోతి):** ఎన్నికల సమయంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద నగునూరి వెంకటేశ్వర గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా, ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 6 గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నయవంచనకు గురిచేసిందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి అమలు చేయకుండా మోసం చేసిందని, అర్హులైన వారికి కాకుండా కొందరు కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇళ్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరిగాయని, బెల్లంపల్లి నియోజకవర్గంలో ఈ అంశంపై కోర్టు స్టే తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కొత్తగా వృద్ధాప్య, వితంతు పింఛన్లు మంజూరు చేయలేదని, ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని చెప్పిన హామీ కూడా అమలు కాలేదని అన్నారు. రైతులకు రైతుబంధు ఇస్తామని చెప్పి ఎన్నికల సమయంలో మోసం చేసి, ఇప్పుడు అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ప్రకటించడం ప్రజలను దగా చేయడమేనని విమర్శించారు. మంచిర్యాల మార్కెట్ రోడ్‌లో రోడ్డు వెడల్పు పేరిట ఇష్టారీతిన ఇళ్లు, దుకాణాలు కూల్చివేయడం సరైన పద్ధతి కాదని, ప్రజలకు నష్టం కలిగించేలా చర్యలు తీసుకోవడం అన్యాయమని అన్నారు. బీజేపీకి ఓటు వేసిన ప్రజలపై కక్షపూరితంగా కూల్చివేతలు జరుగుతున్నాయని ఆరోపించారు. కొంతమంది అధికారులు కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, తమ పనితీరును మార్చుకోవాలని హెచ్చరించారు.





# రంజాన్ కిట్ల(తోఫా)పంపిణీ

**జన్నారం,మార్చ్20(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులకు అందించే లిరంజాన్ తోఫాలికిట్లను ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ,ఎంపీడీఓ ఉమర్ షరీఫ్,ఇంచార్జి తహశీల్దార్ రామ్మోహన్ లు శుక్రవారం రోజున జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణులకు సహాయం చేయాలని ఉద్దేశంతో రంజాన్ కిట్లను పంపిణీ అన్నారు. జన్నారం మండలం ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షాకీర్, ముజ్జు,ఆయూబ్ మత పెద్దలు పాల్గొన్నారు

# బడ్జెట్ కేటాయింపులో బీసీలకు అన్యాయం

**( మంచిర్యాల జిల్లా బిసి జాతీయ హక్కుల పోరాట సమితి**

**మంచిర్యాల, మార్చి 20 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని మంచిర్యాల జిల్లా బిసి జాతీయ హక్కుల పోరాట సమితి నాయకులు ఆరోపించారు. రాష్ట్ర మొత్తం బడ్జెట్ 3,24,434 కోట్లుగా ఉండగా, బీసీల సంక్షేమానికి కేటాయించిన మొత్తం కేవలం 12 వేల 511 కోట్లు మాత్రమేనని అన్నారు. బీసీల జనాభా శాతానికి అనుగుణంగా కనీసం రూ. 50 వేల కోట్లను కేటాయించాలని బీసీ సంఘాలు గా డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఐదు సంవత్సరాల్లో లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఆ హామీని అమలు చేయకపోవడం ద్వారా బీసీ సమాజాన్ని మోసం చేస్తున్నదని విమర్శించారు. రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో పలు ఉద్యమాలు కొనసాగుతున్నప్పటికీ, ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీలకు కేటాయించిన బడ్జెట్‌ను పునఃసమీక్షించి, 50 వేల కోట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాసు, నాయకులు శాఖపూరి భీమ్సేన్, చంద్రగిరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 2025 లో నమోదైన మహిళల అదృశ్యం కేసు



కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్

మార్చి20,సిర్పూర్(టి)నియో జకవర్గస్థాయి-ప్రజా జ్యోతి ప్రతినిధి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)నియోజకవర్గంలోని బెజ్జూర్ మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో సెప్టెంబర్ 2025లో నమోదైన మహిళల అదృశ్యం కేసులో, ఆసిఫాబాద్ ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు, పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మొబైల్ ఫోన్ లొకేషన్ మరియు సాంకేతిక ఆధారాల ఆధారంగా, బాధితులను మధ్యప్రదేశ్‌లోని ఆత్రేయపురం గ్రామంలో గుర్తించి, సురక్షితంగా రక్షించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసుల దర్యాప్తు వివరాల ప్రకారం, బాధితులు ఇద్దరు యువతులు. వారు మంచిర్యాల ప్రాంతంలో ఉద్యోగం కోసం నివసిస్తున్న సమయంలో ముడిమాడుగుల ప్రశాంత్ ఏ బబ్లు మరియు అతని భార్య సవిత (కిష్టంపేట్, చెన్నూరు) వారిని పని కల్పిస్తామని పరిచయం చేసారు. అనంతరం, మహేష్ (సిరొంచ, మహారాష్ట్ర) సహాయంతో, ఇతర ప్రాంతాల వారితో వివాహాలు జరిపించి డబ్బు పొందే ప్రలోభంలో పట్టుకున్నారు. బాధితులు అంగీకరించకపోవడంతో, నిందితులు వారిని బెదిరించి బలవంతంగా రైలులో ఎక్కించి మధ్యప్రదేశ్‌కు తరలించారు. అక్కడ, వారి ఇష్టానికి విరుద్ధంగా దేవాలయంలో వివాహాలు జరిపించి, ఒక్కో వ్యక్తి వద్ద రూ. 2,50,000 చొప్పున తీసుకొని మొత్తం రూ. 5,00,000 అక్రమ లాభం పొందినట్లు దర్యాప్తులో బయటపడింది. తర్వాత నిందితులు పరారయ్యారు. ఈ కేసులో ప్రధాన నిందితులు ముడిమాడుగుల ప్రశాంత్ ఏ బబ్లు, సవిత, మరియు మహేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. వారు నేరాన్ని అంగీకరించారు. నిందితుల వద్ద నుండి బాధితులకు సంబంధించిన మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, ఆధార్, పాన్ కార్డులు, బ్యాంక్ పాస్‌బుక్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించి న్యాయస్థానంలో హాజరు పరిచారు. మధ్యప్రదేశ్‌కు చెందిన మరో నిందితుడు రాహుల్ ను త్వరలోనే అరెస్ట్ చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ కుమార్, తెలిపారు.

# జేత్వాన్ బుద్ధ విహార్‌లో 99వ మహాడ్ సత్యాగ్రహ దినోత్సవం

ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 20 ప్రజా జ్యోతి : వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్లో శుక్రవారం భారతీయ బౌద్ధ మహాసభ మరియు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 99వ మహాడ్ సత్యాగ్రహ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో బుద్ధుడు, డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రార్థనలు నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్ తెలిపారు, 1927లో మహాడ్ పట్టణంలో జరిగిన సత్యాగ్రహం దళితులకు నీటి హక్కులను మాత్రమే కాక, సమానత్వం, మానవ హక్కుల కోసం జరిగిన గొప్ప ఉద్యమమని. ఆ సమయంలో దళితులు పబ్లిక్ ట్యాంకులు, చెరువుల వంటి వనరులను వినియోగించలేకపోయారని, అంబేద్కర్ గారు వేలాది అనుచరులతో కలిసి చవ్దార్ చెరువులోకి వెళ్లి నీటిని తాగి హక్కు సాధించారని అన్నారు.



కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కుల పెద్దలు మరియు ప్రాంతీయ నాయకులు పాల్గొన్నారు. ఈ వేడుక ద్వారా సమానత్వం, న్యాయం, మానవ గౌరవం గుర్తు చేయబడిందని వక్తలు తెలిపారు

# 24 వార్డుల్లో కాంగ్రెస్ యాత్రడ పథకాల అమలుపై ఫోకస్.



మందమర్రి, మర్చి 20(ప్రజాజ్యోతి ): తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీకృష్ణ ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ "గడప గడపకు కాంగ్రెస్" కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా మందమర్రి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకులు సొతుకు సుదర్శన్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆకారం రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని 19వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయంపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. రెండు రోజుల్లో తమ సమస్యలు, వివరాలు తెలియజేయాలని స్థానిక ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం మందమర్రి పట్టణంలోని మొత్తం 24 వార్డుల్లో కొనసాగుతుందని నాయకులు తెలిపారు. సంక్షేమ పథకాలు అందని అర్హులైన వారికి మంత్రి స్థాయిలో చర్చించి ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ పుల్లూరి లక్ష్మణ్‌తో పాటు మంకు రమేష్, ఏటూరి సత్యనారాయణ, నెరువట్ల శ్రీనివాస్, గుడ్ల రమేష్, బత్తుల రమేష్, హాఫీజ్, జమీల్, పైడిమల్ల నర్సింగ్, మంద తిరుమల్, ఎర్ర రాజు, సంగి సదానందం, గుంట శ్రీశైలం, మాయ తిరుపతి, సుకూర్, దుర్గం ప్రభాకర్, రాకం సంతోష్, ముదారపు శేఖర్, రాయబారపు కిరణ్, చిప్పకుర్తి శశిధర్, ఏడుకోల పవన్, కనకం రాజు, అంకం రాజ్ కుమార్, కత్తి రమేష్, జంగపెల్లి రాజేష్, తాడవేణి కనకయ్య, డాక్టర్ లింగన్న, జక్కుల తిరుపతి, బొంగోని కేశవ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్

మంచిర్యాల, 20, మార్చి (ప్రజా జ్యోతి): రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్ వద్ద రైతుల సంతకాలు సేకరించిన పోస్టుకార్డులను కార్పొరేషన్ మరియు హాజీపూర్ మండల నాయకులతో కలిసి ముఖ్యమంత్రి కి పంపించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, టీబీజీకేఎస్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అలాగే కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలు వెంటనే నెరవేర్చాలని

**డిఆర్ఓ కు వినతి పత్రం**

**రైతుల భరోసా, పంట బీమా వేగంగా అమలు చేయాలి ధోని శ్రీశైలం**

ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 20 ప్రజా జ్యోతి : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ పిలుపు మేరకు, కొమురం భీం జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను వెంటనే నెరవేర్చాలని శుక్రవారం డి ఆర్ ఓ కి వినతి పత్రం సమర్పించబడింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలుగా అధికారంలో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరకుండా నిర్లక్ష్యమై ఉన్నట్టు మండిపడ్డారు. రైతుల భరోసా నిధులు, ప్రధాన మంత్రి పసల్ బీమా పథకం తక్షణమే అమలు చేసి, రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతులు ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే, అధిక వర్షాలు, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రతి ఏడాది పంట నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ఎప్పటిలాగే, పంటల దిగుబడి తక్కువగా రావడం, గిట్టుబాటు ధరలు లేక పెట్టిన పెట్టుబడి కోల్పోవడం వల్ల రైతులు అప్పుల్లో పడ్డారని వివరిస్తారు. అధికారుల ప్రకారం, ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకం ద్వారా రైతులు నష్టం వచ్చినా భరోసా కలిగి ఉండగలుగుతారు. ఇది రైతులకు పంట సాగు చేయడానికి నమ్మకం కలిగించి, అప్పుల భారాన్ని తగ్గిస్తుంది. ఈ నేపథ్యంలో, పంటల బీమా పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని, రైతు భరోసా నిధులను ఎకరానికి ₹15,000 చొప్పున జమ చేయాలని, అలాగే రైతు ఋణ మాఫీ 2 లక్షలు తక్షణమే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం

**పదో తరగతి విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చి 20 ,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ గ్రామీణ మండలం రత్నాపూర్ కాండ్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆమె, ప్రతిరోజు పారిశుధ్యాన్ని మెరుగ్గా నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా పచ్చదనం పెంపొందించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో కట్టుబడి పనిచేయాలని స్పష్టం చేశారు. అనంతరం పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, ఇప్పటివరకు రాసిన పరీక్షలపై వివరాలు తెలుసుకున్నారు. మిగిలిన పరీక్షలను ఎటువంటి భయం లేకుండా ప్రశాంతంగా రాయాలని సూచించారు. సబ్జెక్టులపై ఉన్న సందేహాలను వెంటనే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని చెప్పారు. పరీక్షల కాలం ముగిసేంతవరకు ఉపాధ్యాయులు విద్యార్థులకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ తనిఖీలో డీఈవో భోజన్న, తహసీల్దార్ ప్రభాకర్, ఎంఈవో వెంకటేశ్వర్ రావు, సర్పంచ్ హరీష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చి 20 ,( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాల్లో విద్యార్థులకు సౌకర్యవంతంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, జిల్లాలోని ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాలలో మౌలిక సదుపాయాల పనులకు సంబంధించి అధికారులతో, కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఎస్సీ వసతి గృహాలలో విద్యార్థులు సౌకర్యవంతంగా బస చేసేలా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వసతి గృహాలలో ఏవైనా మరమ్మత్తులు అవసరం ఉంటే వెంటనే చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన వసతి గృహాలలో త్రాగునీరు, లైటింగ్, డ్రైనేజీ, పైకప్పు లీకేజీ మరమ్మత్తులు, గ్రిల్స్ ఏర్పాటు, విద్యుత్ సంబంధిత పనులు, లెవెలింగ్ పనులు, తదితర నూతన మౌలిక సదుపాయాల కల్పన, మరమ్మత్తుల పనులను చేపట్టాలని అన్నారు. పనులను ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని వివరించారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగకు నిర్మల్‌లో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు



**నిర్మల్ పట్టణంలోని ఈద్గం వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట పోలీసు బందోబస్తును పరిశీలించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చి 20 ,( ప్రజాజ్యోతి ):** రంజాన్ పండుగ సందర్భంగా నిర్మల్ పట్టణంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన పటిష్ట పోలీసు బందోబస్తును జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పరిశీలించారు. అనంతరం ఈద్గం చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియంత్రణ గురించి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పండుగకు హాజరయ్యే ప్రార్థనకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ నియంత్రణతో పాటు శాంతి భద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. రంజాన్ పండగ సందర్భంగా పెద్ద ఎత్తున ముస్లిం సహోదరులు ప్రార్థనలు చేసుకోవడానికి ఈద్గాను సందర్శిస్తారు,కావున దీన్ని దృష్టిలో ఉంచుకొని, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, ప్రజల రాకపోకల నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు, ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ లు,ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐ లు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జిల్లాలో గ్యాస్ కొరత లేదు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



**కోనాపూర్ మార్చి 20 (ప్రజాజ్యోతి ):** జిల్లాలో ప్రజల అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్ లు అందుబాటులో ఉన్నాయని ఎల్పిజి గ్యాస్ కొరతలేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. ప్రజలెవరూ గ్యాస్ సిలిండర్ ల సరఫరాపై ఆందోళన చెందవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రజలు తమ అవసరాలకు సిలిండర్ లు బుక్ చేసుకున్న నిర్ణీత గడువులోపు డోర్ డెలివరీ చేయబడతాయని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల కోసం ఏజెన్సీల వద్దకు వెళ్లవలసిన పనిలేదని అన్నారు. ఎక్కడ కూడా గ్యాస్ కొరత లేదని, గ్యాస్ కొరత అంటూ వస్తున్న అసత్య వార్తలను ప్రజలు ఎట్టి పరిస్థితులలో నమ్మరాదని కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రకటనకోరారు. జిల్లాలో తగినంత గ్యాస్ అందుబాటులో ఉంది ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదు

## గ్యాస్ సిలిండర్ల కోసం ఏజెన్సీల వద్దకు వెళ్లవలసిన పనిలేదు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చి 20 ,( ప్రజాజ్యోతి ):** జిల్లాలో ప్రజల అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్ లు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. ప్రజలెవరూ గ్యాస్ సిలిండర్ ల సరఫరాపై ఆందోళన చెందవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రజలు తమ అవసరాలకు సిలిండర్ లు బుక్ చేసుకున్న నిర్ణీత గడువులోపు డోర్ డెలివరీ చేయబడతాయని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల కోసం ఏజెన్సీల వద్దకు వెళ్లవలసిన పనిలేదని అన్నారు. ఎక్కడ కూడా గ్యాస్ కొరత లేదని, గ్యాస్ కొరత అంటూ వస్తున్న అసత్య వార్తలను ప్రజలు ఎట్టి పరిస్థితులలో నమ్మరాదని కలెక్టర్ ఆ ప్రకటన ద్వారా కోరారు.

## "ఆర్జీయూకేటీ బాసర విద్యార్థిని తేజస్విని మృతిపై వైద్య నివేదిక వెల్లడి"



**బాసర మార్చి 20 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా బాసరలోని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో పి.యు.సి 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మల్లెపూడు తేజస్విని మరణానికి గల కారణాలను ప్రభుత్వ ఆసుపత్రి వైద్య నివేదికలు ధ్రువీకరించాయి. ఈ రోజు అందిన మెడికల్ రిపోర్ట్స్ ప్రకారం, తేజస్విని అక్యూట్ లుకేమియా బ్లాస్ట్ సెల్ (బ్లడ్ క్యాన్సర్ - 4వ స్టేజి) తో బాధపడుతున్నట్లు వైద్యులు వెల్లడించారు.

**చికిత్స వివరాలు:**

గత కొద్దిరోజులుగా జ్వరంతో బాధపడుతున్న తేజస్వినికి ఆర్జీయూకేటీ వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి, తదుపరి చికిత్స కోసం ఆమెను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షలు నిర్వహించిన వైద్యులు, వెంటనే హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. దురదృష్టవశాత్తు, అప్పటికే క్యాన్సర్ చివరి దశకు చేరుకోవడంతో విద్యార్థిని మృతి చెందినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఒక ప్రతిభావంతురాలైన విద్యార్థినిని కోల్పోవడం పట్ల యూనివర్సిటీ యంత్రాంగం, తోటి విద్యార్థులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# ఘనంగా ఇఫ్తార్ విందు

**-మదీనా మసీద్ అభివృద్ధికి రు"3 లక్షల విరాళం ప్రకటించిన ఆడే గజేందర్**



**నేరడిగొండ, మార్చి 20 ( ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలోని నూతన మదీనా మస్జిద్‌లో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మసీద్ వద్దకు చేరుకున్న ఆయనకు స్థానిక ముస్లిం సోదరులు ఘన స్వాగతం పలికారు. మదీనా మస్జిద్ వద్ద ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనుల కోసం ఆడే గజేందర్ 3 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆడే గజేందర్ మాట్లాడుతూ.. రంజాన్ పండుగ క్రమశిక్షణకు, సహనానికి మరియు సోదరభావానికి ప్రతీక అని కొనియాడారు. సమాజంలో మత సామరస్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ముస్లింల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ అధ్యక్షుడు షేక్ వకీల్, మదీనా మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, బోథ్ ఆత్మ డైరెక్టర్ మున్నీర్ అహ్మద్‌తో పాటు యువ నాయకులు యండి సద్దాం, షేక్ యూసఫ్, ఖాజా భాయ్, మౌజన్ ఖలీం, సలీం, సయ్యద్ అన్వర్, సయ్యద్ సబీర్, జహీర్, ఇర్ఫాన్, జబ్బర్, అర్షద్, షేక్ తాజముల్, సయ్యద్ ముక్తియార్, యూనుస్, రఫీ మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, యువకులు పాల్గొన్నారు.

# జన గణన ప్రక్రియ పకడ్బందీ గా పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా**




**ఆదిలాబాద్ బ్యూరో,మార్చి 20, (ప్రజా జ్యోతి):** జనగణన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక టిటిడిసిలో సెన్సస్-2027 (జన గణన) పై టెక్నికల్ అసిస్టెం ట్లు, ఛార్జ్ క్లర్కులకు మూడు రోజుల పాటు నిర్వహించే శిక్ష ణా తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వా త తొలిసారిగా జరుగుతున్న జనగణన ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సెన్సస్ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తు న్నామని, ఇందుకోసం సెన్సస్ మేనేజ్‌మెంట్ అండ్ మానిట రింగ్ సిస్టమ్ వంటి ప్రత్యేక యాప్‌లు, పోర్టల్స్ అందుబా టులోకి తెచ్చామని వివరించారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ కింద ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందనీ, హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ కింద మే 11 నుండి జూన్ 9 వరకు ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో ఇళ్ల జాబితా నమోదు ప్రక్రియను చేపడతారనీ తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్లు ఆన్‌లైన్ ద్వారా ఎన్యూమరేటర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించి, ప్రతిరోజూ తహసీల్దార్లకు నివేదికలు అందించాల్సి ఉంటుందనీ, ప్రతి ఇంటితో పాటు ప్రతి వ్యక్తిని ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని, ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో పక్కాగా సర్వే జరగాలని ఆదేశించారు. ఎన్యూమరేటర్ల మధ్య పని విభజన సమానంగా ఉండాలని, ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, పర్యవేక్షకురాలు నలందప్రియ, మాస్టర్ ట్రైనర్లు వినయ్, జగన్, శ్రీహరి, ఇతర అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ రంజాన్ శుభాకాంక్షలు !

**ఖానాపూర్ మార్చ్ 20 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ నియోజకవర్గశీలోని మైనార్టీ సోదరులు రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను ముస్లిం సోదర సోదరీమణులు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ అన్నారు. రంజాన్ పండుగ లౌకికవాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ గుర్తు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా దువా ఉండాలని ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ఆకాంక్షించారు.





# ఇఫ్తార్ విందు ఇచ్చిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 20 ,( ప్రజాజ్యోతి ):** రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా ముస్లిం సోదరులకు, ప్రజలకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.శాంతి, సౌహార్దత, సోదరభావం సమాజంలో మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి, ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ప్రజలు, పోలీసు అధికారులు పాల్గొని సామరస్యానికి ప్రతీకగా నిలిచారు.రంజాన్ పండుగ మనకు సహనం, పరస్పర గౌరవం, సేవా భావం వంటి గొప్ప విలువలను గుర్తు చేస్తుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు,పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్ 20 ,( ప్రజాజ్యోతి ):** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె రంజాన్ మాసం క్రమశిక్షణ, దానగుణం, భక్తి భావాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో ప్రార్థనలు చేసిన ప్రతి ఒక్కరికీ ఈ పండుగ సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఆకలి విలువను తెలుసుకొని పేదవారికి సహాయం చేయాలనే సందేశాన్ని రంజాన్ అందిస్తుందని అన్నారు. జిల్లాలో మత సామరస్యానికి ప్రతీకగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఈ పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్ ప్రార్థనలు నిర్వహించే ఈద్గాలు, మసీదుల వద్ద తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేలా అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ముస్లిం సోదరులందరూ ఈద్ ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొని ఆనందంగా పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

